విధికి తలవంచి మనసు రగిలి ఆమె అందర్నీ ద్వేషించడానికి కారణం?

# అంతర్మథనం

గోకరకొండ సులోచన కథ

ఒక్కొక్కళ్లను చూస్తూ ఉంటే ఎందుకో అకారణంగా ద్వేషం కలుగుతుంది. కొంత మందిని చూస్తే ఏ జన్మలో బంధమో అన్నట్లుగా చిత్రంగా ఇష్టం ఏర్పడుతుంది. ఎప్పుడు ఎవరినీ ద్వేషిస్తామో, ఎవరిని ప్రేమిస్తామో అర్థం కాదు. నాకు ఈ మధ్య అకారణంగా ఎవరినీ చూసినా వళ్లు మండిపోతున్నది. అసూయ అంటే తెలియనివారు ఎవరినీ చూసినా అసూయా, ముఖ్యంగా ఆనందంగా ఉన్న వాళ్లను చూస్తు ఉంటే చెప్పలేనంత అసూయ. నవ్వుతున్న వాళ్లను చూస్తుంటే విపరీతంగా ద్వేషం కల్గుతున్నాయి.

నిజం చెప్పాలంటే నాలో ఈ మార్పు ఒక్కసారిగా వచ్చింది కాదు. అంచెలంచెలుగా నా మనస్సు మారిపోతున్నది. కొన్ని రోజులకు నేను రాయినైనా, రాక్షసినైనా అయిపోతానా అనే భయం కూడా కల్గుతుంది.

తను పోయిన తరువాత తప్పనిసరి పరిస్థితిలో పుట్టింటికి చేరిన నాకు లోకం అంతా శూన్యంగా మారి బ్రతుకే పెద్ద భారం అయి కూరుచంది. ఒకటి రెండు సం.రాలు ఆయన మీ బాధతో దిగులుతో కృంగిపోయిన నేను చుట్టూ ఉన్న పరిసరాలు పట్టించుకునే దానిని కాదు. కాని తరువాత తరువాత బాధ కొద్దికొద్దిగా పోయి నా చుట్టూ అందరూ సుఖపడుతున్నారు. నేను ఒక్కదానినే బాధ పడుతున్నాను అనే సెల్ఫ్ పిటీ నాలో ఎక్కువైపోయింది. చిరాకు, కోపం ఏడుపు మూకుమ్మడిగా ఒక్కసారి వచ్చి నన్ను నిలువునా ముంచెత్తి వెళ్లేవి.



ఆ కన్నీటి వెల్లువలో తడిసి ముద్దయిపోయా దానిని నేను.

ఎందుకో గానీ నా మాటల ఈటెలతో ఎవ్వరినైనా బాధిస్తే గాని నా బాధ తగ్గేది కాదు. నాకు తెలుసు అది తప్పని. కాని ఆ తప్పు అవతలి వాళ్లు బాధ పడ్డాకగాని నాకు తెలిసి వచ్చేది కాదు.

అమ్మా నాన్నల గారాబంతో ముందు

నుండి పెంకితనం, అహంకారం, నేనే ఎక్కువనే భావం నాలో బాగా పాతుకుపోయాయి. ఒకొక్కసారి నేను మంచిదానినా, చెడ్డదానినా అని నాకే అర్థం కాకుండా ఉంటుంది. ఇరవై ఎనిమిదికే వైధవ్యం, వంటరితనం నన్నంటుకొని నన్ను అతలాకుతలం చేస్తున్నాయి. ఇరవై ఏళ్లకే పెళ్లయి అత్తగారింటికి వెళ్లిన నేను సంవత్సరానికి ఒక్కసారైనా పుట్టింటికి వచ్చేదానిని. అసలే నేనంటే ఇష్టమైన అమ్మానాన్నలు, తమ్ముళ్లు, ఉన్న ఆ పదిరోజులు నన్ను తనని ఆకాశానికి ఎత్తి వేసేవారు. తమ్ముళ్లు ఇద్దరూ చిన్నవాళ్లు అవ్వటంతో ఏ సలహా అయినా నాన్నగారు నాతోనే సంప్రదించటం, నా ఇష్టప్రకారమే జరగటం జరిగేది. తరువాతి ఎనిమిదేళ్లలో, తమ్ముళ్ల పెళ్లిళ్లు జరిగినా మరదళ్లు కూడా నన్ను ప్రత్యేకంగానే చూసేవారు. ఒక విధంగా చెప్పాలంటే ఒక యువరాణిలా ఆ ఇంట్లో ఒక వెలుగు వెలిగాను ఇంత వరకు.

పెద్ద తమ్ముడు మద్రాసులో జాబ్ చేస్తున్నాడు. అమ్మా నాన్నగారు చిన్న తమ్ముడు దగ్గర ఉంటున్నారు. నా మరదలు చాలా చెలాకీ అయింది. మంచి పనిమంతురాలు. నాలోకి అసూయ ఛాయలను కాసేపు అవతలకు నెట్టి చూస్తే నిర్మల చాలా మంచిది అని కూడా అనిపిస్తుంది.

పుట్టింటికి చేరుకున్న నెలలోనే అర్థం అయిపోయింది ఆ ఇంట్లో నిర్మలకు ఉన్న ఆధిక్యత. అస్తమానం నవ్వుతూ, నవ్విస్తూ ఇల్లంతా కలియ తిరగటం నిర్మలకు బాగా అలవాటు. ఏ పని అయినా శ్రమ లేకుండా చేయటం తన ప్రత్యేకత. ఇంట్లో అందరికీ తలలో నాల్కలా మారిన నిర్మలను చూస్తే నాకు తెలియకుండానే నాలో ద్వేషం పెరగసాగింది. తనను చూస్తే నాకు ఎందుకో వంటికి కారం రాసుకున్నట్లుగా ఉంటోంది. అంతే కాదు తను చేసే ప్రతి పనిలో, మాట్లాడే ప్రతి మాటలో నాకు ఏదో ఒక లోపం కనిపిస్తూనే ఉంటుంది.

“నిర్మలా, నిర్మలా” అంటూ అమ్మా నాన్నగారు, తమ్ముడు వలం, ఆఖరికి పనివాళ్లు కూడా ఆమెకే ఆధిక్యత ఇవ్వటం అస్సలు భరించలేకపోతున్నాను.

నిజం చెప్పాలంటే పైపైన నిలబడి కబుర్లు చెప్పటం తప్ప, పనులు అస్సలు పట్టించుకునేదానిని కాదు. నిర్మల అలా కాదు అన్నీ తనే అన్నట్లుగా బట్టలు ఉతకటం దగ్గర నుండి ఇంటిని సర్దటం వరకు అలుపు లేకుండా చేసేది.

నాన్నగారు “తలకు కొద్దిగా నూనె రాయి తల్లీ అన్నా, జేబురుమాలు తెచ్చి పెట్టమ్మా” అన్నా లేడిలా వెళ్లి ఆ పనులు చేసేది. అమ్మకి కాళ్లు పట్టడం, నాన్నగారికి గీత వినిపించటం, పనివాళ్ల బాధలు వినడం, పిల్లలతో పిల్లగా మారిపోవటం...

ఆ విచిత్రమైన మనస్తత్వం ఏమిటోగాని, వాళ్లు నిర్మలను పిలిచి పనులు చెపుతూ ఉంటే “వాళ్లు నన్ను వేరుగా చూస్తున్నారు, అస్సలు నన్ను పట్టించుకోవటం లేదు” అని బాధ పడేదానిని. వెంటనే వెళ్లి తనమీద పోటీకి ఒకటి అరా పని చేసేదానిని నేను చేస్తున్నాను కదా అని స్వతంత్రంగా అమ్మ ఒక పనిచెప్పినా, నాన్న గారు ఏదన్నా

చేయమన్నా "నేను ఇలా వాళ్లింట్లో ఉండబట్టే కదా నన్ను ఒక పని మనిషిలా చూస్తున్నారు. ఆయన ఉండి నేను ఎప్పుడైనా వస్తే ఇలా పనులు చెప్పి నా చేత చేయించుకునేవారా! నేను వీళ్లందరికి లోకువైపోయాను కదా" అంటూ నా మనస్సు పరిపరివిధాల ఆలోచించి నన్ను నేనే బాధపెట్టుకొని అందరిని బాధ పెట్టేదానిని. నిజంగా నేను చేస్తున్నది ఏమిటో నాకు తెలుసు. కాని ఎందుకు ఇలా ఉంటున్నానో నాకే అర్థం కావటం లేదు. అందరూ మనసారా నవ్వుకుంటూ జోక్స్ వేసుకుంటున్నా నవ్వు రాదు.

ఇదివరకైతే గంటలు గంటలు అమ్మానాన్నా గారు, తమ్ముళ్లు ఆయన నేను కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకునేవాళ్లం. భోజనాల దగ్గర దాదాపు 2 గంటలయినా కూర్చొనిపోయేవాళ్లం. అమ్మ కోప్పడితే తప్ప లేచేవాళ్లం కాదు. కాని ఇప్పుడు వాళ్లు నవ్వుతుంటూ ఉంటే నాకు చిరాకనిపిస్తున్నది.

అమ్మ చూచాయగా రెండు మూడుసార్లు చెప్పింది సున్నితంగా "సుధా అలా ఉండకమ్మా" అందరితో కలిసి హాయిగా మాట్లాడుతుంటే మనస్సుకి కొంత ఊరట కల్గుతుంది. నవ్వుతూ ఉండాలి తల్లీ అంది.


అలా ఎవరైనా చెపుతూ ఉంటే నాలోని మంట మరీ ఎక్కువ అవసాగింది.

నవ్వుతూ ఉండాలంట. నవ్వుతూ ఎలా ఉంటాను!! అందరిలాంటి బ్రతుకా నాది!

అందరికీ అందరూ ఉన్నారు.

నేనేగా ఒంటరిదానిని! నవ్వుతూ ఉండాలంట.

వాళ్లు ఒకళ్లమీద ఒకళ్లు జోక్స్ వేసుకుంటూ ఉంటే నా కష్టాలు మరిచి వెర్రిగా వాళ్ల మాటలకి నవ్వాలి కాబోలు! మాటలేగా చెప్పటం! అనుభవిస్తే తెలుస్తుంది ఆ బాధ ఏమిటో! కసిగా అనుకున్నాను. అస్సలు నా బాధ వీళ్లు ఎందుకు అర్థం చేసుకోరు!



పువ్వులు లేకుండా, బొట్టు లేకుండా, సంసార సుఖం లేకుండా ఓదార్చే మనిషి లేకుండా, ఒంటరిగా రాత్రంతా ఆ చీకటిలో పిచ్చిపిచ్చి ఆలోచనలతో నిద్ర లేకుండా, పాత తలపులు మనస్సుకి, మనిషికి ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే పొంగి పొనరలే కన్నీటికి అంతే లేకుండా ఉంటే మండుతున్న కళ్లతో భారంగా చూసే నాకు నవ్వు ఎలా వస్తుంది! చీకటి పడుతూ ఉంటే అప్పుడే రాత్రి వచ్చేస్తుందా అని వణికిపోతూ "తొందరగా తెల్లవారనీ ప్రభూ" అంటూ కనిపించని, కరుణించని, నా మొర వినని ఆ దేవుడిని ప్రార్థిస్తూ నిముషాలను యుగాలుగా భావిస్తూ, ఓదార్చే మనిషి కోసం, తలగడలను తడిపే ఈ కన్నీటి వెల్లువను తుడిచే ఆ చల్లని చేయి కోసం, తిరిగి రాని ఆ మనిషి కోసం, తపిస్తూ విలపిస్తూ పెట్టే వెక్కిళ్లకి గది గోడలే కదిలి నా మీద పడి నేను శాశ్వత సమాధి అయిపోతే బాగుండును అనే వైరాగ్యపు భావనంతో, భారమైన ఈ గుండెలతో, నిద్రలేమితో బరువెక్కిన కనురెప్పలను విప్పి సూర్యోదయపు వెలుగును విచారంగా చూసే నాకు నవ్వు ఎలా వస్తుంది.

నన్ను నన్నుగా బతకనివ్వని ఈ అనుభవాల జ్ఞాపకాలు నన్ను వదిలి వెళ్లే వరకు ఈ పెదాలకు చిరునవ్వు ఉండదని వీళ్లకు తెలియదా!

"భగవంతుడా! ఎందుకు నాకు ఇంత శిక్ష విధించావు! ఏనాడు ఏ జంటను విడదీసానని నాకీ ఒంటరితనం ఇచ్చావు. నా మీద కోపం ఉంటే నన్ను వెంటనే చంపేయి. హాయిగా చచ్చిపోతాను. కాని నిముష నిముషం చస్తూ బతికే ఈ బతుకు నాకు వద్దు తండ్రీ! నాకు వద్దు!

బాధ ఎక్కువై భరించలేనిదైతే అందులో నుండి పుట్టేదే కోపం.

కోరిన కోర్కెలు తీరకపోతే అసహనం నుండి పుట్టేదే అసూయా, ఈర్ష్య. నాకు తెలుసు. ఈ ఒంటరితనం, ఈ అసహనం నన్ను ఈర్ష్యలోకి లాక్కెళ్లి పోతున్నాయి. హాయిగా నవ్వుతూన్న వాళ్లను చూసి భరించలేకపోతున్నాను.

ఇంత మంది లోకంలో హాయిగా ఆనందంగా నవ్వుతూ బతుకుతుంటే నేను ఒక్కదానినే ఏడుస్తున్నాను. అనే భావన ఎటువంటి సుఖం నాకు అనే దిగులు, నా రక్తం అంతా జీర్ణించుకుపోయింది.

చెట్టాపట్టాలు వేసుకుని స్కూటర్ మీద తిరిగే ఎదురింటి లావణ్యని వాళ్ల ఆయనను చూస్తే గుండెలలో సన్నని మంట. ఎప్పుడూ కువకువలాడుతూ ఉండే పక్కింటి రాధని కళ్యాణ్ ని చూస్తే అసూయ. ప్రతిక్షణం నా కళ్లముందే రాసుకు తిరిగే నిర్మలని చలంని చూస్తే ఎందుకో ఒళ్లు ఎరగని కోపం. ఆఖరికి ఆది దంపతుల్లా ఉండే అమ్మానాన్నని చూసినా చిరాకే. ఎంతో ఆత్మ విమర్శ చేసుకొని మంచిగా ఉందామన్నా అది కొద్దిసేపే అవుతోంది. నా కోపం తీర్చుకునే సాధనం నిర్మలే అయింది. దానికి కారణం లేకపోలేదు.

లేచిన దగ్గర నుండి చలం ఆఫీసుకు వెళ్లే వరకు నిర్మల వెంటవెంటే ఉంటాడు. ప్రతి పనిలో భార్యకు బోల్డంత సాయం.

దేనికీ సిగ్గుపడదు. ఎప్పుడూ ఎంత మంది ఉన్నా సున్నితమైన శృంగార చేష్టలతో నిర్మల బుగ్గలలో కెంపులు పూయిస్తాడు. లోకంలోని ఆనందం అంతా నిర్మల ముఖంలోనే ఉందా అనిపిస్తుంది.

పెళ్లయి ఆరేళ్లయినా నాలుగు సంవత్సరాల కూతురున్నా నాలుగు రోజుల క్రితమే పెళ్లి అయినట్లుగా ఉండేవాళ్లు. నాలుగు గదుల ఆ ఇంట్లో ఏదో చిలిపి పని చేస్తూనాకంటే పడేవాళ్లు.

జీవితం అంటే ఇదే, ఆనందం అంటే ఇంతే, ప్రేమ జంటకి నిర్వచనం మేమే అన్నట్లుగా ఉండేవారు. వాళ్లను చూస్తే ప్రతిక్షణం నా జీవితంలోకి లోటు, నా బతుకులోకి వంటరి తనం ఒకటికే వెయ్యింతలయి నన్ను భయపెట్టేది. నన్ను బాధించేది.

నా కర్మ ఇంతేనని నేను సరిపెట్టుకోలేక పోతున్నాను. నాకు తెలుసు నా మనస్సుని నేనే బాధ పెట్టుకుంటున్నానని. రోజూ దీపం పెట్టి పూజ చేసే నేను దేవుడి మీద కూడా అకారణంగా ద్వేషం పెంచుకున్నాను. నన్ను నేను తిట్టుకున్నాక నేను తిట్టేది ఆ దేవుడినే!

నిజమే మరి! ఊహ తెలిసిన దగ్గర్నుండి దేవుడంటే విపరీతమైన భక్తి నమ్మకం. వయస్సు వచ్చిన దగ్గర నుండి ఆ దేవుడిని కోరుకున్నది మంచి భర్త కావాలని, చల్లని సంసారం, చక్కని పిల్లలతో మా ఇల్లు స్వీట్ హోమ్‌లా ఉండాలని. ఆ ఇంట్లో నేనంటే నా భర్తకి, నా పిల్లలకి ఎనలేని అనురాగంతో ఉండాలని ఇలా ఎన్నో ఎన్నో కోర్కెలు...

కాని ఆ దేవుడు ఏమి చేసాడు! పిల్లల వరకు కూడా రానీయ లేదు. నా జీవితాన్ని మోడు చేసాడు. నా జీవితం లేకుండా చేసాడు. అందుకే ఇంక ఆయనకు పూజ చేయను. దణ్ణం పెట్టను. ఉపవాసాలు చేయను. అసలు దేవుడే లేడు అనుకుంటూ ఏడ్చే దానివి. ఉండే కొలదీ నేను ఒక ఉన్మాదిలా మారిపోతున్నానేమో అని



## మనవడు

మంచం మీదున్న బామ్మ భారంగా అంది మనవరాలితో..

"తల్లీ! నీ పెళ్లి చూడకుండానే వెళ్లిపోతానేమో!"

"మరో ఆరు మాసాలాగు బామ్మా! ఏకంగా మనవణ్ణే చూసి పోదువుగాని!" సిగ్గుగా చెప్పింది మనవరాలు.

– గొంటు శ్రీనివాస్ (కడిమి)

పించేది. ఎందుకంటే తనుపోయారు అనే బాధను మరిచిపోయారు అనే బాధను మరిచిపోయాను. చుట్టూ ఉన్నవాళ్లు ఎంత ఆనందంగా ఉన్నారు అని గమనించటం వాళ్లత నా జీవితాన్ని బేరేజు వేసుకోవటం, ప్రతి దానికి పెడార్థాలు తీయటం మెదడు వేడెక్కేలా ఆలోచించి అలసిపోవటం, మరుసటి రోజుకి విపరీతమైన కోపం.. కొన్ని రోజులు అమ్మానాన్నల మీద కూడా అలిగేదానిని. భోజనం మానేసేదానిని. వాళ్లు అల్లాడిపోతూ బ్రతిమిలాడితే కొంతలో కొంత ఆనందంగా ఉండేది. నాకు తెలుసు. నేను వాళ్లకి మానసికంగా సింహిస్తున్నానని. ప్రతి సాయంత్రం ఆరు దాటాక ఆరు బయట మంచాలు వేసుకొని అమ్మానాన్నగారు కష్ట సుఖాలు మాట్లాడుకునేవారు. వదిన నిర్మల కూతురు రాధతో బైట గార్డెన్‌లో కబుర్లు చెప్పుకునేవారు. ఆ టైమ్‌లో నేను పడే బాధ, ఒంటరితనం, నన్ను మరీ కృంగదీసేవి.

మనమరాలి ముద్దు ముచ్చటలతో నన్ను ఒక విధంగా మరచిపోయారా అనిపించేది అమ్మనాన్నగారు. ముప్ఫయి వసంతాలు మీద పడ్డా మూడేళ్ల నాటి అమ్మానాన్నల ముద్దు మురిపాలు నాకు ఇంకా గుర్తే. అవి అన్నీ దిన్నారి నా మేనకోడలు నా నుండి లాగేసుకుందా అనిపించేది అస్తమానం.

నాన్నగారు నన్ను ఎప్పుడూ "అమ్మడూ" అని పిలిచేవారు. మరలా అదే పిలుపుకి ఇప్పుడు పలికేది నా మేనకోడలే! "అమ్మడూ" అన్నప్పుడల్లా నన్నేని ఎన్నోసార్లు పలికేదానిని కొత్తలో. రాధనమ్మా పిలిచేది అని నాన్నగారు అంటూ ఉంటే చిట్టి చిట్టి అడుగులతో నాన్నగారి వళ్లోకి దూరే రాధ నా మీద అమ్మా నాన్నలకు ఉన్న ప్రేమంతా తనే దోచేసుకున్నట్లు అనిపించేది. నా సెల్ఫ్ పిటీతో నాలోనేనే ప్రతి చిన్న విషయాన్ని కొండంత చేసుకొని బాధపడే విధానాన్ని కనిపెట్టలేని వాళ్లు నన్ను అంతగా పట్టించుకునేవాళ్లు కాదు. నా ఆధిక్యతకు వాటిల్లిన అవరోధాన్ని నేను భరించలేకపోయేదానిని. ఫలితం నరకయాతనే! ఆత్మ న్యూనతా భావంత నవ్వు మరచిపోయాను.

నాకు తెలుసు. మనస్సు నిర్మలంగా ఉంచుకొని వాళ్లతోపాటు కలిసిపోతే ఎంతో ఆనందం అని. కాని ఈ మనస్సు ఏమిటి. ఎందుకు ఈ అసూయా! ఆప్యాయంగా మాట్లాడే అమ్మతో నాన్నగారితో ఇష్టంగా మాట్లాడేదానినే కాదు. దేనికి జవాబు చెప్పేదానిని కాదు. నేను ఎలా ఉన్నా వాళ్లు సర్దుకుపోయేవారు. నిజంగా వాళ్ల ఇల్లు నవ్వులతో కళకళలాడేది నేను రానంత వరకు. ఇప్పుడు వాళ్లు నవ్వుకోవటానికి కూడా భయపడుతున్నారు. నాలో ఉన్న సాడిజం వాళ్లు తగ్గి ఉండే కొలది ఎక్కువ అవసాగింది.

అత్తా! అత్తా! అంటూ దగ్గరకు వచ్చే రాధని విసిరి కొట్టేదానిని. అదే రాధ అంటే అంతకు ముందు ఎంతో ప్రాణం. తెగే వరకు ఏది లాగకూడదు అనిపించినా అది ఎంత వరకు సాగుతుందో అంతు చూద్దామని లాగుతూనే ఉనానను. ఒకరోజు మాటా మాటా పెరిగి "మీరంతా సుఖంగానే ఉన్నారు. ముసలివాళ్లు, పడుచువాళ్లు

ఇద్దరూ ఒకేలా ఉన్నారు. నేనే ఒంటరిదానిని. ఎవ్వరూ లేనిదానిని అంటూ వెక్కి వెక్కి ఏడ్చాను.

బిత్తరపోయింది అమ్మ. అందరూ స్థాణువుల్లా అయిపోయారు. తేరుకున్న అమ్మ "నీకు పెళ్ళి చేసుకోవాలని ఉంటే చెప్పు. నాన్నగారు చేస్తారు. తోడు కోసం నీవు అంత బాధ పడుతున్నావని తెలియదు. పెళ్ళి గురించి మాట్లాడితే ఏమి బాధ పడతావో అని ఇన్ని రోజులూ ఉరుకున్నాము. నీలో నీవే బాధపడి మా అందరినీ బాధ పెట్టేకంటే ఒక నిర్ణయానికి రావటం మంచిది. నీవు సుఖపడతావనే ఆ సంబంధం చేశాము. సుఖపడాలనే కోరుకున్నాము. కాని దేవుడి లిఖితం అలా ఉంటే దానికి మేము ఎవ్వరం బాధ్యులం కాము కదా! నీవు పెళ్ళి చేసుకుంటానంటే మాకు అందరికీ సంతోషమే!

నలుగురి క్షేమం కరుకోవాలి గాని ఎవ్వరిని చూచి బాధపడకూడదు. అది మనస్సుకి, శరీరానికీ కూడా అంత మంచిది కాదు. ఎవరి కర్మకు ఎవరూ బాధ్యులు కారు కదా! నెమ్మదిగా చెప్పినా అది నాకు హెచ్చరికలానే అనిపించింది.

ఎప్పుడూ పన్నెత్తు మాట అనని అమ్మ అలా మాట్లాడే సరికి నాకు ఉక్రోషం ముంచుకొచ్చింది. "అంటే నేను సంసార సుఖం కోసం ఏడుస్తున్నాననుకున్నారా! సెక్స్ కోసం అలమటిస్తున్నాననుకున్నారా! నేను ఏడ్వటానికి పనికిరానా! నాకు నవ్వాలనే ఉంటుంది. కాని ఏమి చేయను. నాకు నవ్వు రావటం లేదు. రావటం లేదు నవ్వు" హిస్టీరియా వచ్చిన దానిలా ఏడుస్తానే వున్నాను.

"నీ కర్మ. మా కర్మ" నాన్నగారు సన్నగా గొణుక్కుంటూ లోపలికి వెళ్ళిపోయారు. అమ్మా నాన్నగారిని అనుసరించింది.

చచ్చిపోవాలని అనిపించసాగింది. నా గురించి వీళ్ళు ఇంత భరించలేనప్పుడు ఇక చావే గతి. ఏమైనా సరే చచ్చిపోతాను.

# అభినందనలు

గౌరవ వ్యక్తులు లేదా పరిచయస్తులు ఎదురయినపుడు మనం చేతులు జోడించి నమస్కారం చేస్తాం. రెడ్ ఇండియనులు వేగరెల్లు ఇచ్చిపుచ్చుకుంటారు. ఫ్రాన్సు, బెల్జియం పౌరులు టోపీ తీసి కౌగలించుకుంటారు. ఆఫ్రికాలో కొన్ని తెగల వారు భుజంపై వస్త్రం తొలగిస్తారు. మవోరీస్ ప్రజలు ముక్కుకు ముక్కు రాసుకుంటారు. ఉత్తర నైజీరియాలో కుడిచేయి పైకి లేపి పిడికిలి బిగిస్తే సలాములు శాల్యూట్ చేస్తారు. కెన్యా దేశీయులు తలపై ఉమ్మి వేస్తారు. ఇంగ్లీషు వారు కరచాలనం చేస్తారు.

న. డాక్టర్ లక్ష్మి



నా కోసం వీళ్ళు కడుపు శోకంతో కుళ్లికుళ్లి ఏడ్వాలి. బాగా ఏడ్వాలి.

అవును... చచ్చిపోతే నా నగలు నా చీరలు నిర్మలకిగాని ఇచ్చేస్తుందేమో మా అమ్మ. ముందే లెటరు వ్రాసి చచ్చిపోవాలి. "నా చీరలు ఎవ్వరికీ ఇవ్వవద్దు. అవి నా జ్ఞాపకార్థం అలా బీరువాలోనే ఉంచేయమని' '. మరి నగలు! వీళ్లంతా ఏం చేసుకుంటారో ! అవి అలంకరించుకుని ఆ నిర్మల చలంతో కులుకుతూ తిరుగుతుందేమో! ఊహూ.. అలా వీలు లేదు. ఎవ్వరూ ముట్టుకోకూడదు. ఆఖరికి అమ్మ కూడా! భగవంతుడా! నాకో ఆడపిల్లనయినా ఇచ్చి ఉంటే రః నగలు అది అన్నీ వేసుకునేది కదా!

కొంపదీసి రాధకి ఇచ్చేస్తారేమో ఇవి అన్నీ.

ఊహూ! ఏమైనా చావకూడదు. నేను చచ్చిపోతే మహా అయితే ఒక సంవత్సరం ఏడుస్తారు. తరువాత మరిచిపోతారు. అంతే కదా! [illegible] వీళ్లని విసిగించాలి. నా బాధని నమ్ము పట్టించుకోని వీళ్లని బాగా విసిగించాలి .

ఇలాంటి పిచ్చి పిచ్చి ఆలోచనలతో ఖాళీగా ఉన్న ప్రతిక్షణం మనస్సుని బాగా కెలుక్కోవటం! బాధ పడటం! ఆ తరువాత దేవుడా నా మనస్సుని నిర్మలంగా ఉంచు తండ్రీ అని ఆయనని వేడుకోవడం. పనిలేక పోవడం వలనే ఈ పిచ్చి ఆలోచనలేమో! "ఇంటి పనంతా నామీద వేసుకొని రాధ బాధ్యతంతా నేనే మోస్తే ఎలా ఉంటుంది" అని ఒక నిర్ణయానికి రావటం. కాని మరదలు ముందు తేలికైపోతానేమో అని వెంటనే అనుకోవటం.

నాకు పిచ్చి ఎక్కుతుందేమో అని నాకే భయంగా ఉంది. ఏది ఏమైనా ఈ ద్వంద్వ ప్రవృత్తికి తెర ఎప్పుడు పడుతుందో ఏమో! నా జీవితం ఎప్పటికి కడతేరుతుందో ఏమో!

*

